చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

పోటీలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

నస్పూర్, సెప్టెంబర్ 21 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ సూచించారు. మంచిర్యాలలోని హైటెక్ సిటీలో గల మంచిర్యాల క్లబ్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో శనివారం మంచిర్యాల జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జోనల్‌స్థాయి పోటలను ఆయన ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, క్లబ్ అధ్యక్షుడు గోనె శ్యాంసుందర్ రావు, జిల్లా యువజన క్రీడాధికారి రాజ్‌వీరు, బాబురావు, రాజా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ మీనారెడ్డి, రమేశ్‌రెడ్డి, కృష్ణ, రాజయ్య, శ్రీనివాస్, రవి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 21 : గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య, విద్యను అందించాలని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్లకు మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. గిరిజన పోషణ మిత్ర కార్యక్రమంలో భాగంగా సాయికుంటలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమాన్ని సందర్శించారు. జిల్లాలోని ఆరు ఆశ్రమ పాఠశాలల్లో 1,346 విద్యార్థులకు రక్తహీనత, ఇతర పరీక్షలు నిర్వహించి, అవగాహన చేపట్టినట్లు, మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. పోషకాహార లోపం లేకుండా చేసేందుకు గిరిజన పోషణ మిత్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆర్బీఎస్‌కే బృందాల ద్వారా పాఠశాలలో పరీక్షలు నిర్వహించి, ఐరన్ అందేలా మంచి ఫుడ్, మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. వైద్యులు అనిత, అశోక్, వైద్య సిబ్బంది వెంకటసాయి, హెచ్‌ఎం, డెమో బుక్క వెంకటేశ్వర్, వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 21: నస్పూర్ మున్సిపాలిటీలో తీర్మానం చేసి నిర్మించిన సీసీ రోడ్డును తొలగించిన కమిషనర్ చిట్యాల సతీశ్‌పై కౌన్సిలర్ బేర సత్యనారాయణ కూతురు మౌనిక వర్మ మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్‌కు పిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆమె కలెక్టర్‌ను కలిసి మున్సిపల్ నిధులతో నిర్మించిన రోడ్డు ధ్వంసం చేసిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ తీర్మానం ప్రకారం 2022 ఏప్రిల్‌లో 10వ వార్డులోని రాములు కాంపౌండ్ వాల్ నుంచి రమేశ్ ప్లాట్, రెడ్డి ఇంటి నుంచి బాపు కాంపౌండ్ వాల్ వరకు రూ.1.98లక్షల మున్సిపల్ నిధులతో రోడ్డు వేసినట్లు తెలిపారు. ఆ రోడ్డును 19న పోలీస్ బందోబస్తు నడుమ కమిషనర్ జేసీబీతో ధ్వంసం చేసి, ప్రజలకు రోడ్డు సౌకర్యం లేకుండా చేశారన్నారు. మున్సిపల్ సమావేశాల్లో కమిషనర్ అవినీతి, అక్రమాలపై నిలదీస్తున్నాడనే కక్షతోనే తన తండ్రి బేర సత్యనారాయణపై తప్పుడు అట్రాసిటీ కేసు పెట్టించారని, సీసీ రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇదే రోడ్డును ఆనుకొని సర్వేనెంబర్ 42 ప్రభుత్వ భూమిలో శ్రీరాంరెడ్డి అక్రమంగా ఇల్లు నిర్మించినప్పటికీ చర్యలు తీసుకోవడంలేదని తెలిపారు. ఆ నిర్మాణాన్ని తొలగించకుండా, ప్రజల సౌకర్యార్థం నిర్మించిన రోడ్డు తొలగించడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు.

తాండూర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

బెజ్జూర్ : నివాళులర్పిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్ టౌన్ : ఆసిఫాబాద్‌లోని పద్మశాలీ సంఘ భవనంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతిని బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. తొలి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను కొనియాడారు.

- తాండూర్/జన్నారం/జైపూర్/వాంకిడి/బెజ్జూర్/లక్సెట్టిపేట/ఆసిఫాబాద్ టౌన్/రెబ్బెన/మందమర్రి/మంచిర్యాల ఏసీసీ/కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 21

తాండూర్ మండల కేంద్రంలో మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మద్దికుంట రాంచందర్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ మామిడాల రాజేశం, రాంపెల్లి ఈశ్వరయ్య, వాసాల నాగరాజు, వావిలాల రమేశ్, వాసాల సాయి కుమార్, అనిల్ కుమార్, బండారి అంజన్న, తుమ్మ తిరుపతి, రాంపెల్లి రాజలింగు, శంకర్ ములుకుట్ల బక్కయ్య, శ్రీనివాస్, కొండా సత్యం, బండి లింగయ్య, జనార్దన్, సంతోష్, గూడూరు సత్యనారాయణ, వావిలాల శ్రీనివాస్, వనమాల కైలాష్, బీజేపీ నాయకులు తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం మండల కేంద్రంలో బీసీ కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల కన్వీనర్లు కేప నర్సింహులు, కోడూరి చంద్రయ్య, నాయకులు కడర్ల నర్సయ్య, మూల భాస్కర్‌గౌడ్, అడేపు లక్ష్మినారాయణ, చెట్‌పెల్లి కృష్ణ, వోలాల నర్స గౌడ్ పాల్గొన్నారు.

జైపూర్ మండల కేంద్రంలో పద్మశాలీ కుల సంఘం మండలాధ్యక్షుడు వేముల మల్లేశ్, ప్రధానకార్యదర్శి దుస్స భూమన్న, సంఘం నాయకులు ఇప్పలపల్లి రాజు, కర్నె భూమన్న, రామ్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి మండల కేంద్రంలోని పాత ఎస్‌బీఐ బ్యాంక్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ సేవా సంస్థ చైర్మన్ గాదె అవినాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు అశోక్ మహుల్కర్, ప్రధాన కార్యదర్శి మాధవి దౌలత్ కుమార్, సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షుడు అనిల్ గాదేవార్, పద్మశాలీ సంఘం నాయకులు, ఎంగాలి రాకేశ్, యువజన సంఘం నాయకులు మాడావి రాంచందర్, కిర్మిల్ల సంతోష్, జాడే శ్రీనివాస్, రామగిరి కుష్మకర్, అశోక్, శాంతిలాల్, పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్ మండల కేంద్రంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు సామల తిరుపతి, ప్రధాన కార్యదర్శి కనికుట్ల వెంకటేశ్, నాయకులు అవధూత సత్యనారాయణ, సామల పెంటన్న, పర్శ సంజీవ్, కునకుట్ల శ్రీనివాస్, పర్శ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట పాత బస్టాండ్ వద్ద బీసీ సంఘం నాయకుడు హనుమాండ్ల శంకర్, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, బైరి సత్యనారాయణ, కట్ల శంకర్, రాజగురువయ్య, కట్ల చంద్రయ్య, బీసీ సంఘ సభ్యులు గోల్కొండ సత్తయ్య, మందపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు, నాయకులు లింగయ్య, శ్రీకాంత్, ప్రణయ్, ధర్మయ్య, మధూకర్, వేణు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో పద్మశాలీ సంఘ నాయకులు గుండేటి వీరస్వామి, మాంతు సమ్మయ్య, మారిన చందర్, పొన్న శంకర్, సత్యనారాయణ, అనిల్‌కుమార్, సాంబయ్య, బూర శ్రీనివాస్, వెంకట్‌నారాయణ, సదానందం, ఉపేందర్, రాజశేఖర్, రవి పాల్గొన్నారు.

మందమర్రి పట్టణంలోని అంగడిబజార్ ఏరియాలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు చిలగాని సుదర్శన్, గౌరవాధ్యక్షుడు కొంపెల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి సామల సత్యనారాయణ, కోశాధికారి గాదాసు శంకరయ్య, ఉడుత చంద్రమౌళి, మెండె భాస్కర్, పత్తిపాక రవీందర్, వేముల పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలోని బైపాస్‌రోడ్డులో పద్మశాలీ సంఘం నాయకులు బీ మల్లికార్జున్, బాపు, సుధాకర్, సత్తయ్య, నాగేంద్ర ప్రసాద్, రమేశ్, వాసు, సత్యం, రమేశ్, కుమారస్వామి, సుదర్శన్, అంజయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మండలంలోని పద్మశాలీ సేవా సంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు సిందం చంద్రయ్య, గొల్లపల్లి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

కాసిపేట : కొండాపూర్ యాపలో ఆందోళన చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ఆదివాసీ గ్రామాల్లో బంద్ ప్రశాంతం

నమస్తే నెట్‌వర్క్, సెప్టెంబర్ 21 : జైనూర్‌లో జరిగిన ఘటనను ఖండిస్తూ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. వర్తక, వాణిజ్య, కూరగాయల మార్కెట్, హోటళ్లు బంద్‌కు మద్దతు పలికారు. ఆయా గ్రామాల్లో ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళన చేశారు. తహసీల్ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టారు. ఆసిఫాబాద్‌లో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ సీఐ సతీశ్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు.

క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి

విద్యార్థుల పుస్తకాలను పరిశీలిస్తున్న డీఈవో యాదయ్య

మందమర్రి, సెప్టెంబర్ 21 : విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని మంచిర్యాల డీఈవో యాదయ్య సూచించారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం సందర్శించారు. విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలను మెరుగుపర్చాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కే దరి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులున్నారు.

స్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞ

నస్పూర్, సెప్టెంబర్ 21 : మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరిసరాల శుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ చక్రపాణి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21 : కాగజ్‌నగర్ ప్రభుత్వ హైస్కూల్‌లో మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ ప్రనీల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, సోషల్ ఫౌండేషన్ ప్రతినిధి అశోక్, హెచ్‌ఎం దేవాజీ పాల్గొన్నారు.

ఎంపీడీవోలకు జీపీ కార్యదర్శుల వినతి

జన్నారం, సెప్టెంబర్ 21 : మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వారు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక సమస్యలపై జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శశికళకు జీపీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బీ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దండేపల్లి, సెప్టెంబర్ 21 : దండేపల్లి ఎంపీడీవో ప్రసాద్‌కు జీపీ కార్యదర్శులు వినతి పత్రం అందించారు. వారిలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు శ్రావణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, కార్యదర్శి నరేందర్, కార్యదర్శులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

జన్నారం, సెప్టెంబర్ 21 : మండలంలోని ప్రభుత్వ భూములు, చెరువులను రక్షించాలని ప్రభుత్వ భూముల, చెరువుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కమ్మల విజయధర్మ డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురైన భూములు, చెరువులను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ భూమాచారి, సభ్యులు ఎంబడి సత్యం, దాసరి తిరుపతి, మామిడి విజయ్, మహేశ్, సృజన్, సాయి, ఇజాజ్ తదితరులున్నారు.

ముగ్గురిపై కేసు

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21: కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన సాయి, సంతోష్, మరో మహిళపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ శంకరయ్య శనివారం తెలిపారు. పట్టణంలోని వైన్స్‌లో పనిచేసే పురుషోత్తంను కులం పేరుతో దూశించినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. రాత్రి పట్టణంలోని వైన్స్‌లో పనిచేస్తున్న పురుషోత్తం వద్దకు వెళ్లిన మహిళ వీరంగం సృష్టించి, అసభ్యకర పదజాలంతో దూశించడంతో పాటు రోడ్డుపై బైఠాయించింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చెరుకొని సముదాయించే ప్రయత్నం చేశారు. అటుగా వస్తున్న కారు మహిళను ఢీ కొట్టింది. దీంతో స్వల్పగాయాలవగా, ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందున్నదని సీఐ తెలిపారు.

ఇద్దరి అరెస్ట్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21 : బెల్లంపల్లి పట్టణంలోని రామ్‌నగర్ బస్తీకి చెందిన వేల్పుల శ్రావణ్‌పై ఈ నెల 16న కత్తితో దాడిచేసిన రాసబత్తుల గణేశ్, రాంటెంకి శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావణ్ తన స్నేహితులతో హన్‌మాన్ బస్తీలోని వినాయక మండపం వద్దకు వచ్చాడు. అక్కడికి రావద్దంటూ గణేశ్ అడ్డుకున్నాడు. వాగ్వాదం పెరిగి, గొడవ జరిగింది. దీంతో గణేశ్ తన స్నేహితుడు శ్రీనివాస్ సాయంతో శ్రావణ్‌ను చంపాలనే ఉద్దేశ్యంతోనే నిమజ్జన శోభాయాత్ర జరుగుతుండగా, కత్తితో దాడిచేయడంతో శ్రావణ్ చెంపకు గాయమైంది. కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేశారు. అనంతరం గణేశ్, శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో వెల్లడించారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21 : అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు మరోసారి కొరఢా ఝులిపించారు. కన్నాల గ్రామ శివారు సర్వే నంబర్ 114 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఆర్ఐ సురేందర్, ఎంపీవో సురేందర్ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో నేలమట్టం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలు మార్చాలి

కాసిపేట, సెప్టెంబర్ 21 : రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలు మార్చాలని, ఉపాధ్యాయుల సర్దుబాటుతో బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని ఎస్‌జీటీ జేఏసీ జిల్లా కన్వీనర్ వేల్పుల కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయాన్ని స్వాగతిస్తూనే టీచర్, విద్యార్థి నిష్పత్తిని సవరించాలని, 1 నుంచి 10 వరకు ఒక ఉపాధ్యాయుడు, 11 నుంచి 30 వరకు ఇద్దరు ఉపాధ్యాయులు, 31 నుంచి 60 వరకు ముగ్గురు ఉపాధ్యాయులు, 61 నుంచి 90 వరకు నలుగురు ఉపాధ్యాయులను ఉండేలా సర్దుబాటు చేయాలన్నారు. దీని ద్వారా కొంత మేరకైనా ప్రాథమిక విద్య బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కాసిపేట, సెప్టెంబర్ 21 : కొండాపూర్ యాపకు చెందిన మక్కల వెంకటేశ్(33) బుధవారం పురుగుల మందు తాగగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులతో గొడవ పెట్టుకున్న వెంకటేశ్, మనస్థాపానికి గురై, పంట చేనులో గడ్డి మందు తాగాడు. అనంతరం ఇంటికి రాగా, గమనించిన భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం హైదరాబాద్ తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు.

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

కాగజ్‌నగర్/ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 21 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సీపీఎం జిల్లా నాయకులు శనివారం హైదరాబాద్‌లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం అందించారు. జిల్లాలోని ప్రాజెక్టులు, కాలువలు నిరుపయోగంగా ఉన్నాయని, ప్రభుత్వ దవాఖానలో వైద్యులు లేక ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్, కార్తిక్ తదితరులున్నారు.

పిల్లల చదువుపై శ్రద్ధచూపాలి

కౌటాల, సెప్టెంబర్ 21 : ఇంట్లో పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ సూచించారు. మండలంలోని ముత్తంపేట జడ్పీఎస్ఎస్‌లో శనివారం హెచ్‌ఎం గావుడే హన్మంతు ఆధ్వర్యంలో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ఏం చేస్తున్నారు.., ఎలా చదువుతున్నారో చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి చదువుపై పాఠశాలలో ఉపాధ్యాయులను ఆరా తీయాలన్నారు. సెల్‌ఫోన్ చూడకుండా చూసుకోవాల్సిన అవసరం చాలా ఉందని పేర్కొన్నారు. సీఆర్పీ గంధం ప్రకాశ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ముఖ్యమంత్రిని కలిసిన మంచిర్యాల ఎమ్మెల్యే

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కుటుంబ సభ్యులు

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 21 : మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు తన పుట్టినరోజు సందర్భంగా కొడుకు చరణ్ రావు, కోడలు శైలేఖ్యతో కలిసి శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఎమ్మెల్యేను సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కాలువలో పడి ఒకరి మృతి

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21 : కాగజ్‌నగర్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ కాలనీకి చెందిన మిరిదొడ్డి శంకర్ (56) శుక్రవారం రాత్రి మురుగు కాలువలో పడి మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ సుధాకర్ శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆధార్‌కార్డు జిరాక్స్ కోసమని సైకిల్‌పై వెళ్లి, తిరిగిరాలేదు. భార్య తారా.. శంకర్ తమ్ముడు సారంగపాణికి సమాచారం ఇవ్వడంతో కాలనీవాసులతో కలిసి వెతికాడు. ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం మురుగు కాలువలో మృతదేహం గుర్తించారు. రాత్రి కరెంటు లేక దారితప్పి మురుగుకాలువలో పడి చెందినట్లు కాలనీవాసులు, కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. శంకర్‌కు ముగ్గురు కొడుకులు ఇద్దరు హైదరాబాద్‌లో, ఒక్కరు కరీంనగర్‌లో ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. తారా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

రైతులకు అవగాహన

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21 : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మండలంలోని ఆకెనపల్లి గ్రామ రైతులకు శనివారం అవగాహన కల్పించారు. పత్తి పంటలో గులాబీ రంగు, లద్దెపురుగుల ఉధృతి నివారణకు లింగాకర్షణ బట్టలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో పంటకు నష్టం కలిగించే పురుగుల ఉధృతి తగ్గించుకోవచ్చని వెల్లడించారు. ఎకరానికి ఆరు వరకు ఆకర్షణ బుట్టలు అమర్చుకోవాలని సూచించారు.

గీత కార్మికులకు శిక్షణ

చెన్నూర్, సెప్టెంబర్ 21 : చెన్నూర్ పట్టణంలోని గీత కార్మికులకు ఎక్సైజ్‌శాఖ, బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిపుణలతో శనివారం కాటమయ్య సురక్ష పథకంలో పంపిణీ చేసే కొత్త రకం మోకులతో తాటి చెట్టు ఎక్కడంపై శిక్షణ ఇచ్చారు. ఈ కొత్త రకం మోకులతో తాటి చెట్లు ఎలా ఎక్కాలో గీత కార్మికులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ హరి, నిపుణలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు లేకుండా చూడాలి : డీసీపీ భాస్కర్

బెల్లంపల్లి, సెప్టెంబర్ 12 : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ కేసును త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగ్ కేసులు ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీసీపీ భాస్కర్ తెలిపారు. బెల్లంపల్లి డివిజన్ పోలీస్ అధికారులతో గురువారం సీఐ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీసీపీ మాట్లాడారు. ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలీసు కేసుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏసీపీ రవికుమార్, సీఐలు అఫ్జలుద్దీన్, కుమారస్వామి, దేవయ్య, ఎస్ఐ పాల్గొన్నారు.

పోటీలకు విద్యార్థులు ఎంపిక

పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు

కన్నెపల్లి, సెప్టెంబర్ 21 : కన్నెపల్లి జడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అండర్-17 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రమేశ్ తెలిపారు. మంచిర్యాలలో 19న జరిగిన ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు గడ్డం సాగరిక, రంజిత్, అనూష ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు వహీద, విద్యార్థులను అభినందించారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 21 : గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని డివిజనల్ లెవల్ అధికారి (డీఎల్పీవో) ధర్మారాణి సూచించారు. మండలంలోని బుద్దారం, సంకారం గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, క్లోరినేషన్ పనులు చేపట్టాలని సూచించారు. ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఆమె వెంట ఎంపీవో అజ్మత్, సెక్రటరీలు కిరణ్, చంద్రశేఖర్ ఉన్నారు.

విద్యార్థుల సందర్శన

హాజీపూర్, సెప్టెంబర్ 52 : మండలంలోని దొనబండ జడ్పీ పాఠశాల విద్యార్థులు శనివారం చెన్నూర్ నియోజకవర్గంలోని చేనేత పరిశ్రమ, సెరికల్చర్ ఆధ్వర్యంలో పెంచుతున్న పట్టు పురుగుల పెంపకం, భీమారం నర్సరీలో ప్లాంటేషన్, అగస్తీశ్వరాలయ శిలాశాసనం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పట్టు పురుగుల పెంపకం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు మాట్లడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వార విద్యార్థులకు ఆలోచనా శక్తి పెరుగుతుందన్నారు.

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21 : కాగజ్‌నగర్ మండలం ఆరెగూడ జడ్పీ సెకండరీ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్-17, 14 బాలికలు 100 మంది పోటీల్లో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఉమ్మడి ఇజల్లాలో నిర్వహించే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పీడీ సాంబశివరావు, గన్నారం ప్రధానోపాధ్యాయులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అవగాహన

జన్నారం, సెప్టెంబర్ 21 : ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో భాగంగా తపాలాపూర్‌లోని కొలాంగూడలో జిల్లా గిరిజన సంక్షేయ శాఖ ఏటీడీవో ఏ పురుషోత్తం ఆధ్వర్యంలో నూతన ఆధార్‌కార్డులకు దరఖాస్తు చేయడం, పీఎం జన్‌ధన్ ఖాతాలు తీయడంపై అవగాహన కల్పించారు అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పోషకాహార లోపం, రక్తహీనతకు గల కారణాలను వివరించారు. ఎంఎల్‌హెచ్‌పీ సందీప్, కమలాకర్, ఆరోగ్య కార్యకర్త రమేశ్, కార్యదర్శి విజయ, లలిత పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే వ్యాధులు దూరం

అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ ఇందిరా

కన్నెపల్లి, సెప్టెంబర్ 21 : గర్భిణులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటేనే వ్యాధులు రావని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఇందిరా తెలిపారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కన్నెపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం హేమలత, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సరిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

లక్సెట్టిపేట, సెప్టెంబర్ 21 : పట్టణ న్యాయస్థానంలో ఈ నెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సంపత్ పిలుపునిచ్చారు. కోర్టు ఆవరణలో శనివారం స్థానిక పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రాజీపడే ప్రతీ కేసు పరిష్కారమయ్యేలా శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్, లక్సెట్టిపేట, హాజీపూర్, దండేపల్లి, జన్నారం ఎస్ఐలు సతీశ్, సురేశ్, ఉదయ్‌కిరణ్, రాజవర్ధన్, కోర్టు పీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసర సరుకుల పంపిణీ

కాసిపేట, సెప్టెంబర్ 21 : కాసిపేట మండలం రొట్టపల్లి పంచాయతీ పరిధి పాత తిరుమలాపూర్, కొత్త తిరుమలపూర్ గ్రామాల్లో గవర్నర్, ఇండియన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మ సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లోని 45 గిరిజన కుటుంబాలకు 12 రకాల వస్తువులు అందచేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి చందూరి మహేందర్, కోశాధికారి సత్యపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అభినవ సంతోష్ కుమార్, బుద్ధినేని సత్యనారాయణరావు, ఎడ్ల కిషన్, ఆదివాసీ సంఘం నాయకుడు పెంద్రం హన్మంతు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలువురికి నోటీసులు

చెన్నూర్, సెప్టెంబర్ 21 : చెన్నూర్ పట్టణంలోని కుమ్మరికుంట (సర్వే నంబర్ 971) హద్దులను నిర్ణయించనున్నందున పలువురు హాజరు కావాలని తహసీల్దార్ మల్లికార్జున్ శనివారం నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు మండల సర్వేయర్ కొలతలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆ సమయంలో మండల సర్వేయర్‌తో పాటు నీటి పారుదలశాఖ ఏఈఈ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోకాపైకి రానున్నారని తెలిపారు. నోటీసులు అందుకున్న 18 మంది కొలతల సమయంలో పట్టాదారు డాక్యూమెంటరీలు, ఆధారాలతో రావాలని తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21 : కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం ఐసీటీసీ కో-ఆర్డినేటర్ హరీశ్ రావు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచి అవగాహన ఉండాలని, వ్యాధి నియంత్రణకు కృషిచేయాలని పేర్కొన్నారు. ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రకాశ్, ప్రిన్సిపాల్ జయంతి, అధ్యాపకులు అశోక్, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.